నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023

KHAMMAM

పేజీలు PAGES : 12




మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# ఓట్ ఫ్రం హోమ్

- వృద్ధులకు తొలిసారి అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం
- వారి కోసం ప్రత్యేకంగా 12డీ ఫాంల జారీ ప్రక్రియ
- జిల్లాలో 36,053 మంది సీనియర్ సిటిజన్‌లకు అర్హత
- ఇందులో 16,761 మంది వృద్ధులు, 19,292 మంది దివ్యాంగులు
- సత్తుపల్లిలో అధికంగా 8,756 మందికి అవకాశం
- ఎన్నికల కమిషన్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్న వృద్ధులు





ఏ ఎన్నికల్లోనైనా ఓటు హక్కు ఉన్న వారంతా సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికలకు ముందు నుంచే కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతంగా ప్రచారం చేస్తోంది. 18 ఏళ్లు నిండిన యువతను కొత్త ఓటరుగా నమోదు చేయడం.. జాబితాలో మార్పులు, చేర్పులు, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఈవీఎం యంత్రాల సహాయంతో ఓటు ఎలా వేయాలనే అంశాలనే అవగాహన కల్పించింది. ఈ క్రమంలోనే 80 ఏళ్లు పైబడిన వయసు వారందరూ ఇంటి నుంచే ఓటు వేసే విధంగా తొలిసారిగా వెసులుబాటు కల్పించింది. వయసు సహకరించకపోవడం.. అనారోగ్యంతో ఇంటికే పరిమితమై ఓటు వేయలేకపోయిన వారి కోసం ఈ విధానాన్ని తెచ్చింది. జిల్లాలో ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునే అర్హత గల 36,053 మంది సీనియర్ సిటిజన్లకు ఇదో మంచి అవకాశంగా మారింది. అత్యధికంగా సత్తుపల్లిలో, తక్కువగా పాలేరులో 80 ఏళ్ల వయసు దాటిన వారున్నారు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు తర్వాత వీరికి 12డీ ఫాంల ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఈ నిర్ణయంతో జిల్లాలోని వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తుండగా.. ఓటింగ్ శాతం వందకు వంద జరుగుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది.

- కూసుమంచి, అక్టోబర్ 20

వివరాలు IV లో..



# మార్కెట్ తరలిపోకుండా కావలి కాశా

- కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నా
- ఖమ్మం ఏఎంసీ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేశా
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- బీఆర్‌ఎస్‌కేవీ మార్కెట్ కమిటీ ఆత్మీయ సమ్మేళనం
- కాంగ్రెస్ పార్టీకి ఖమ్మం రెండో ప్రాధాన్యమేనని విమర్శ

వివరాలు 08 లో..

# వచ్చేది ఇచ్చేది కేసీఆరే..

- బీఆర్‌ఎస్ గెలిస్తే అర్హులందరికీ రూ.400కే వంట గ్యాస్
- అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర

వివరాలు 08 లో..



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

అభ్యర్థుల గెలుపోటములను నిర్దేశించేలా యువజన ఓట్లు

భద్రాద్రి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ వీరే అధికం

9,45,094 ఓటర్లలో 4,75,746 మంది మధ్య వయస్కులే

అందులోనూ కొత్తగూడెంలో అత్యధికంగా 1,17,058 మంది

IV లో..

# యువత ఓట్లే కీలకం..






మాట్లాడుతున్న మధిర బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు

# 'మధిర'లో ఎగిరేది గులాబీ జెండానే..

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- కాంగ్రెస్ అసత్య ప్రచారాలను ప్రజలకు వివరించాలి
- బీఆర్‌ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి కమల్‌రాజు

8వ పేజీలో



# భవిష్యత్తు బీఆర్‌ఎస్‌దే..

- కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయం
- పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- బీఆర్‌ఎస్‌లో చేరికల సభలో వైరా అభ్యర్థి మదన్‌లాల్

పార్టీలో చేరుతున్న లేడిపోయిన వెంకటేశ్వరరావుకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మదన్‌లాల్

8